నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 28 సెప్టెంబర్ 2025

# శామీర్ పేట్ ఐటిఐ కాలేజీలో ఏటీసీ సెంటర్

## ప్రారంభించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్27, (నినాదం)**



ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) సెంటర్ల ద్వారా మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసి మీకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఐటిఐ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలంలో ఐటిఐ కాలేజీలో జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్ ను ప్రారభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసేందుకు ఐటిఐ లను పునరుద్ధరించి నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎటిసి సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుతున్న టెక్నాలజీకనుగుణంగా మీరు ఆలోచించి ఆవిష్కరణలను రూపొందించాలని అన్నారు. మీరు నేర్చుకునే అంశం గురించి తప్పకుండా మీ తోటి వారితో చర్చించాలని తద్వారా అంశం పై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. మీలోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడేలా మిమ్మల్నిమీరు తీర్చి దిద్దుకోవలన్నారు. అందువల్ల భవిష్యత్తులో ధైర్యంగా ఇంటర్వ్యూలలో సమాధానం ఇవ్వగలుగుతారని విద్యార్థులకు హితబోధ చేసారు. చాలా వరకు విద్యార్థులకు ఇంటర్వ్యూలలో థియరీ నాలెడ్జ్ ఉంటుంది కాని ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోవడం ద్వారా ఉద్యోగాలు రావడం లేదని, ఈ సమస్యనధిగమించేందుకే ప్రభుత్వం ఎటిసి సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి మీరు థియరీ తోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలన్నారు. ఎన్ని విషయాలు తెలిసి ఉన్నప్పటికి వాటి గురించి బయటకి చెప్పగలిగినప్పుడే గుర్తింపు వస్తుందని అన్నారు. మీలోని సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోని ఏదో ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా పేద్దగా ఆలోచించాలని విద్యార్థులకు తెలిపారు. మీరు చదివే అంశాల గురించి ఎక్కువగా విశ్లేషణ చేస్తుంటే మీకు కొత్త కొత్త ఆలోచనలు వస్తుంటాయని వాటిలో ముఖ్యమైన అంశాల గురించి చర్చించాలని సూచించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి కలెక్టర్ ఎటిసి సెంటర్లోని మిషనరీలకు పూజ చేసారు. అనంతరం కలెక్టర్ ఎటిసి సెంటర్లోని గదులను కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాధిక, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# న్యాయవాదులను బార్ కౌన్సిల్ సస్పెండ్ చేయాలి

## డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షులు రాజలింగం

**సిద్దిపేట నినాదం:**

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై సిద్దిపేట న్యాయవాదులు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని దళిత వర్కింగ్ జర్నలిస్టు సొసైటీ జిల్లా గౌరవ అధ్యక్షులు బబ్బురూ రాజు, జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా సిద్దిపేట కోర్టు న్యాయవాదులు శ్రీకాంత్, మురళీమోహన్రావు లు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయిపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వాక్యాలు చేయడం అత్యంత దుర్మార్గం, సిద్దిపేట బార్ కౌన్సిల్ వెంటనే వారిద్దరి సభ్యత్వాన్ని రద్దు చేయాలి వాళ్ళు తిరిగి ఆ వృత్తిలో కొనసాగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన కొద్ది గంటలకే బెయిల్ మంజూరు కావడం ఆ వెంటనే బిస్కెట్లు, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం అత్యంత సిగ్గుచేటయినా చర్యక భావిస్తున్నాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తి పై వ్యాఖ్యలు చేస్తే కొంతమంది న్యాయవాదులు సమర్ధించడం బాధాకరమైనది భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అనుచిత వాక్యాలు చేసిన ఇద్దరు లాయర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు వారు భవిష్యత్తులో అ వృత్తిలో కొనసాగకుండా చూడాల్సిన బాధ్యత సిద్దిపేట బార్ కౌన్సిల్ అసోసియేషన్ పై ఉందని గుర్తు చేస్తున్నాం. ఈ సమావేశంలో డిడబ్ల్యూజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి దాసరి చంద్రం, పిఆర్ఓ నర్సయ్యలు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో.. గొర్రె పిల్లలు మృతి

**నంగునూరు (నినాదం)**

కొండంరాజుపల్లి లో కుక్కల దాడిలో ఎనిమిది గొర్రె పిల్లలు మృతి బాధితులు కర్రే యాదయ్య, అందించిన సమాచారం ప్రకారం .. రోజువారి మాదిరిగానే గొర్రె పిల్లలను గ్రామానికి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో చెట్టు దగ్గర ఇనుప గ్రిల్లో ఉంచి, గొర్రెలను మేతకు తీసుకెళ్లే వారమని తెలిపారు.దాదాపు పది కుక్కలు వచ్చి ఇనుప గ్రిల్లో ఉన్న గొర్రె పిల్లలను పెగులు బయటకు వచ్చే విధంగా కుక్కలు దాడి చెయడం జరిగింది కావున బాదితుడు మాట్లాడుతూ ఆరుగాలం ఎండనకా వానఅనకా పోలల్లో గుట్టల చుట్టూ తిరుగుతూ కస్తే కుక్కల పాలు కావడంతో తీవ్ర నష్టం జరిగింది అని తెలిపారు ప్రభుత్వం అందుకోవాలని



# పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ సహాయనిధి

**మల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం):**

ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ఆదుకుంటుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 9 లక్షల 25 వేల విలువగల 17 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, అందే మారుతి, ఖుతుబ్ పాషా, గంధం రాజేశం,నిమ్మల రాజు, గజ్జి రమేష్, రొడ్డ రాజు, ఎన్నెడ్ల రాములు, వంగ శ్రీనివాస్, మహబూబ్ ఖాన్, మసుల చిన్నయ్య, మిట్టపల్లి మహేష్, ఎండి సల్మాన్,సుద్దాల సతీష్, దేవ రవి, కల్లెడ గంగాధర్, ఎండి జాఫర్, సింగారపు అశోక్,ఇప్పపెల్లి గణేష్, గోపిడి నరేష్, ఎట్టేం మల్లేశ్, పోతు గోపి,సమీర్ సర్కార్,నల్లపు పోతురాజు, శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మకు బోనం పల్లె సంబురం

**మల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం):**

దుర్గాదేవి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో శనివారం బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మహిళలు, భక్తులు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య పల్లె చుట్టూ ఊరేగింపు నిర్వహించి ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి ఒడిబియ్యం, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పల్లె చల్లంగా ఉండాలని, పంటలు బాగా పండాలని భక్తులు మొక్కుకున్నారు. అమ్మవారి సేవలో భవాని స్వాములు, దుర్గాదేవి సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు

# శివపురం కాలనీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ ప్రారంభం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం)**

నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శివపురం కాలనీ లో మెడికల్ హెల్త్ సెంటర్ లో స్వస్తునారి స్వశక్తి పరివార్ మెడికల్ క్యాంపును బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కన్వీనర్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, మహేష్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్ , క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట మొదలైంది

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో అధికారికంగా ప్రకటించడంతో తెలంగాణ పల్లెల్లో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది

**ఖమ్మం, సెప్టెంబర్ 27(నినాదం):**




పల్లెల్లో ఎన్నికల ఆట మొదలైంది.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ ఏడును విడుదల చేసిన విషయం విచిత్రమే.... దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.., గ్రామాల వారిగా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు అధికారంగా అధికారులు వెల్లడించారు.... దీంతో ఆయా పార్టీ నాయకులు... సర్పంచ్ స్థానానికి పోటీలో ఉంచుటకు ఆర్థికంగా ఉన్న నాయకులను వెతుకులాటలో ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50% కంటే ఎక్కువ ఉండకూడదు, ఒకవేళ అలా ఉండాలి అంటే ప్రత్యేక కమిషన్ వేసి, ఆ కమిషన్ ఆధారంగా రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది, దాని ఆధారంగానే బీసీ డెడికేషన్ కమిటీ చేసి వాళ్ళ సిఫారసు మేరకు బీసీ జనాభా 56% ఉన్న కనీసం 42 శాతం ఇవ్వాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రెండు మూడు రోజుల క్రితమే GO రాకముందే కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు, అప్పుడు ఏ ఆధారం లేదని హైకోర్టు ఆ పిటిషన్ రిజెక్ట్ చేసింది.. ఇప్పుడు జీవో ఆఫీషియల్ గా రిలీజ్ అవ్వటంతో కోర్టుకు వెళ్లే ఉత్సాహవంతులు రెడీ అవుతారు. ఆ జీవో కోర్టు ముందు ఎంతవరకు నిలబడుతుందో ఒకటి రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది,, ఈలోపే షెడ్యూల్ నోటిఫికేషన్ వస్తే, ఆల్రెడీ ప్రాసెస్ మొదలైతే కనుక కోర్టు ,ఆ పిటిషన్ తీసుకుంటుందో లేదో తెలియాల్సి ఉంటుంది, ఒకవేళ కోర్టు ఆ పిటిషన్ తీసుకొని రిలీజ్ అయిన జీవో 09 కు కోర్టు అనుమతిస్తే అది ప్రభుత్వానికి గొప్ప విజయం అని చెప్పవచ్చు.. ఒకవేళ రిజెక్ట్ చేస్తే ఈ 42 శాతాన్ని 23 శాతాన్ని కుదించి మళ్ళీ రిజర్వేషన్ చేయాల్సి వస్తుంది. ఎన్నికలు జరగటమైతే ఖాయం.. అది బీసీలకు 42 శాతం లేదా 23 శాతం అనేది ఒకటి రెండు రోజులు తేలబోతుంది.





# మంథనిలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**మంథని టౌన్ సెప్టెంబర్ 27 (నినాదం):**

సేవా పక్వాడ 2025 లో భాగంగా కేంద్ర, రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శివాలయం ఆవరణలో శనివారం పట్టణ కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. భారతీయ జన సంఘం మాజీ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంత కర్త ఏకాత్మత మానవతావాదం లాంటి గొప్ప రచనలు చేసిన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం రచించిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సెప్టెంబర్ 25 ను పురస్కరించుకొని బిజెపి నాయకులు మొక్కలు నాటారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని మహనీయుల జయంతి పర్వదినాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలాగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, నారమళ్ళ కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్, దాసరి శ్రావణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన హామీ నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్

**మంథని సెప్టెంబర్ 27( నినాదం)**



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను 42 శాతం జీవో జారీ చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి కుల గణన బీసీ డెడికేటెడ్ కమిటీని నియమించి బీసీలకు అన్ని రంగాల్లో జరుగుతున్న మోసాలను అధ్యయనం చేసి బీసీ డెలికేటెడ్ కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా కమిటీ సిఫార్సు మేరకు బీసీ రిజర్వేషన్ల పరిమితిని 42 శాతానికి పెంచడం శుభపరి నామం వారు అన్నారు. పెంచిన 42% రిజర్వేషన్ల ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కుతుందనీ ఈ రిజర్వేషన్లను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా న్యాయపరమైన సాంకేతికమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన బీసీ రిజర్వేషన్ పెంపు హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే శిక్షలు తప్పవు

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**జిన్నారం నినాదం న్యూస్**





జిన్నారం మండల పరిధిలోని అల్లి నగర్ ప్రభుత్వ భూమి, సర్వే నంబర్ 27 లో ఇటీవల కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తుంటే,తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ జై ప్రకాష్ నారాయణ అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేవదాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు, ప్రభుత్వ భూమి కాపాడటం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాలు అక్రమణులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భూములను రక్షించే చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం యుఎస్ఎఫ్ఐ

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్దాం విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం)**







భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలలని యుఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. భగత్ సింగ్ 118వ వర్ధంతి సందర్భంగా అల్వాల్ లోని విజ్ఞాన భారతి జూనియర్ కళాశాలలో సభ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూదేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశం కోసం తన ప్రాణాలను అర్పించారు అని కొనియాడారు. 1919 లో మొదటి ప్రపంచ యుద్ధం చివరి అంకంలో మన దేశంలో పెద్దఎత్తున బ్రిటిష్ వలస పాలన పోవాలని మన దేశాన్ని మనమే పరిపాలించు కోవాలని అక్కడ ఉన్న మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా పెద్ద ఎత్తున కార్మికులు ప్రజలు అనేక ఉద్యమాల్లో పాల్గొని తమ తమ ప్రాణాలను అర్పించారు అని గుర్తు చేశారు. దాంట్లో కాంగ్రెస్ తో సమానంగా విప్లవవీరులు గా భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ సుఖదేవ్ రాజ్ గురు శివవర్మ లాంటి యువకులు ఈ దేశం కోసం చిన్న వయసులోనే ఉద్యమాల్లోకి ఉవ్వెత్తున జరుగుతున్న పోరాటాల్లో పాల్గొన్నారని 1919లో జలియన్వాలాబాగ్ సంఘటనను చూసిన భగత్ సింగ్ రక్తంతో తడిసిన నేల మట్టిని తీసుకుని తను పడుకునే బెడ్ రూంలో ఒక డబ్బాలో పెట్టుకుని కసి పెంచుకుని ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని వందేమాతరం నినాదాన్ని మరిపించేలా ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ఈ దేశ యువతకు అందించారని తెలిపారు. 1928 లో జరిగిన బ్రిటిష్ లాఠీచార్జిలో లాలాలజపతిరాయ్ తల పగిలి చనిపోయాడని దీంతో భగత్సింగ్ కోపోద్రిక్తుడై సాండర్స్ అనే సైనికుని కాల్చి చంపాడని ఆ తర్వాత కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిన బ్రిటిష్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని చెప్పి పార్లమెంట్ లో పొగ బాంబు వేశారన్నారు. తర్వాత పారిపోకుండా అక్కడే నిల్చొని ఈ చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు. దీంతో వాళ్లను అరెస్టు చేసి లాహోర్ జైల్లో 1931 మార్చి 23న భగత్సింగ్ రాజ్ గురు సుఖ్దేవ్ లను ఉరిశిక్ష అమలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణం వృధా కాకుండా వారు కోరుకున్న సమాజాన్ని సమసమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అజయ్, అధ్యక్షుడు ఉపాధ్యక్షులు వినోద్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 28 సెప్టెంబర్ 2025




# ఒక్కేసి పువ్వేసి చందమామ...

**-వేములవాడలో పూలజాతర**
**-అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు**
**వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం):**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పూల జాతర నెలకొంది. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఎక్కడా లేని విధంగా వేములవాడలో మాత్రమే ఏడు రోజుల పాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. సుదూర ప్రాంతాల నుండి తమ పుట్టింటికి తరలి వచ్చిన ఆడపడుచులు ఈ ఏడు రోజుల పాటు బతుకమ్మ వేడుకల్లో సంతోషంగా పాల్గొన్నారు. ఏడవ రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉదయాన్నే మార్కెట్ కి వెళ్లి రంగు రంగుల పూలను కొనుగోలు చేశారు. అనంతరం ఇంట్లో ఆడపడుచులు అందరూ కలిసి పూలకు వివిధ రంగులు అద్ది, తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలను పేర్చి గౌరమ్మను బతుకమ్మ మధ్యలో నిలిపారు. సాయంత్రం వేళల్లో పుర వీధుల్లో ఒకచోట ఉంచారు. అనంతరం వాటి చుట్టూ తిరుగుతూ 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..', 'చిత్తు ల బొమ్మ...' 'ఒక్కేసి పువ్వేసి చందమామ..' అంటూ వివిధ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ సందర్భంగా పట్టణంలో ఎటు చూసిన బతుకమ్మ ఆటలు ఆడుతూ, డీజేల సౌండ్స్ లో బతుకమ్మ పాటలు ఏర్పాటు చేసుకుని సందడి చేసిన ఆడపడుచులు, చిన్నారులు, మహిళల సంతోషం వెల్లివిరిసింది. అనంతరం వేములవాడ పట్టణంలో మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంగణానికి నెత్తి మీద బతుకమ్మలతో తరలి వచ్చి మళ్ళీ అక్కడ ఒకచోట బతుకమ్మలను ఉంచి ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మ తెప్ప, మూలవాగులో నిమజ్జనం గావించారు. మహిళలు ఒకరికొకరు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. 'వెళ్లిరావమ్మ బతుకమ్మ.. మళ్ళీ ఏడాదికి తిరిగిరావమ్మ' అంటూ ఇండ్లకు తిరుగు ప్రయాణమయ్యారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పట్టణ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

## ఆధునాతన సాంకేతిక కేంద్రం

# వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

**కరీంనగర్ ఐటీ టవర్స్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం (ఏ.టి.సి) ప్రారంభం**

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసింది. అన్ని ఏటిసిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా శనివారం ప్రారంభించారు. కరీంనగర్ ఏటీసి ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమ్మెలాసపతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభోత్సవ శిలాపలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో ఏ.టి.సి లో వివిధ కోర్సులు నేర్పిస్తున్నామని





అన్నారు. జిల్లాలో ఏ.టి.సిలో ఇప్పటికే వివిధ రకాల కోర్సులు ప్రారంభమ య్యాయని తెలిపారు. తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, టీజీఐసీ జోనల్ మేనేజర్ మహేశ్వర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.



# హుజురాబాద్ సివిల్ హాస్పిటల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఈరోజు స్థానిక హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క బతుకమ్మ సంబరాల్లో హాస్పిటల్ సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డి ఆర్ఎంఓ రమేష్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ చందు, డాక్టర్ స్రవంతి ఎండి జనరల్ ఫిజీషియన్, సి టి సి సుజాత, మౌనిక, తోపాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. కళాకారుడు ముప్పు రమేష్ తన పాటలతో ప్రత్యేకత చాటుకున్నారు.



# జెడ్ పిటిసి, ఎంపిపి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ**

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పిటిసి, ఎంపిపి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ లు ఖరారు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీ.ఈ.ఓ శ్రీనివాస్తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 15 జెడ్.పిటిసి, ఎంపిపి స్థానాల కోసం ఎస్సి, ఎస్.టి, బిసి, మహిళ, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు కలెక్టర్ నివేదించనున్నారు.



# రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకలు

**మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సిపి సుదీర్ బాబు**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్27,(నినాదం):**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి , డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ**
**బాపూజీ సేవలు స్మరించుకున్న పద్మశాలీలు**

**జమ్మికుంట సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా హుజూరాబాద్ డిపో క్రాస్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పద్మశాలీలు మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించదగిన గొప్ప నాయకులలో ఒకరని,ఆయన జీవితం పోరాటాలకు,త్యాగాలకు మారుపేరుగా నిలిచిందన్నారు.కొమరం భీం జిల్లాలోని వాంకిడి గ్రామంలో సెప్టెంబర్ 27,1915న జన్మించారని,ఆయన చిన్నతనం నుంచే నిజాం నిరంకుశ పాలన,బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు సాయుధ పోరాటంలో పాల్గొని,ఆయన 1952లో ఆసిఫాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికయ్యారని తెలిపారు.ఆ తర్వాత 1957లో డిప్యూటీ స్పీకర్ గా 1960లో మంత్రిగా కూడా పనిచేశారని,1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు,తెలంగాణ కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని,ఇది ఆయన నిబద్ధతకు,తెలంగాణపై ఆయనకున్న ప్రేమకు నిదర్శమన్నారు.ఆయన కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని,న్యాయవాదిగా కూడా సేవలందించారని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో అరెస్టు అయిన అనేక మంది నాయకులకు ఉచిత న్యాయ సహాయం అందించారని,చేనేత సహకార రంగానికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.తన జీవితంలో చివరి శ్వాస వరకు తెలంగాణ సాధన కోసం పోరాడారని,సెప్టెంబర్ 21, 2012న ఆయన కన్నుమూశారన్నారు.ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం,ఆయన జయంతి, వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన జ్ఞాపకార్థం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.

**బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ..**

హుజూరాబాద్ డిపో క్రాస్ వద్ద బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలీలు మాట్లాడుతూ... బాపూజీ సేవలు చిరస్మరణీయమని,వారు చూపిన బాటలో నడుస్తూ,వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు.పద్మశాలీల కోసం బాపూజీ ఎంతో కృషి చేశారని,వారి ఆశయాలు,వారి త్యాగాలు చరిత్ర లో నిలిచిపోయాయన్నారు.హుజూరాబాద్ లో డిపో క్రాస్ వద్ద బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కుల బాంధవులు, పద్మశాలీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీతి బతుకమ్మ

**బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి**

**వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం)**

తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీతి బతుకమ్మ పండుగ అని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో శనివారం ఆమె పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ వేములవాడ మూలవాగులో బతుకమ్మ ఆడేందుకు వీలుగా ప్రత్యేకమైన గ్రౌండ్, ఎంతో సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేశారన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా ఇక్కడి బతుకమ్మ వేడుకలు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మా వద్ద 9 రోజులకే బతుకమ్మ వేడుకలు జరిగితే వేములవాడలో 7 రోజులకే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ప్రత్యేకమన్నారు. ఈ వేడుకలను సందర్శించుకునే అవకాశం కంపించిన పెద్ద



లందరికీ ధన్యవాదాలు తెలిపారు. బతుకనివ్వగలిగే బలం ఇస్తుంది కాబట్టే బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో ప్రాధాన్యమైనదని తెలిపారు. వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెల్ది రాధిక, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, కటకం శ్రీనివాస్, గుంటి కనకయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మల సతీష్‌కు ఏసిపి ప్రశాంత్ రెడ్డి ఘన నివాళులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం)**



అమ్మ ప్రొడక్షన్స్ అధినేత జగ్గయ్య పల్లి గ్రామ నివాసి నిమ్మల సతీష్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం సతీష్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న సతీష్ అకాల మరణం బాధాకరమని ఆయన మృతి వారి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. సతీష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి జరుపుతున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులు కూడా ఆ కుటుంబం పై ఉండాలని ఆ చిన్న పిల్లల భవిష్యత్తు కు ఆ దేవుడి ఆశీస్సులు అందిస్తూ వారి అండగా ఉండాలని ఆ భగవంతుడు నీ వేడుకున్నట్లు తెలిపారు.



# శాకంబరి అవతారంలో దుర్గామాత

**వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి అలంకరణ**

**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతిష్టింపజేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరో రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీ అవతారంలో అలంకరించారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారికి భక్తులు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సముద్రాల కిషోరాచార్యులు హర్షవర్ధనాచార్యులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. మోత్కులగూడెం గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టింపజేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి పల్లకి సేవ డప్పు చప్పులు మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహిస్తూ శోభాయాత్ర చేశారు.

# డెంగ్యూతో బాలుడు మృతి

**వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం)**



డెంగ్యూతో బాలుడు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల కేంద్రంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మండల కేంద్రానికి చెందిన పాక మహేష్ గంగాజల చిన్న కుమారుడు శ్రేయస్(4) గత నాలుగు రోజుల క్రితం జ్వరం రావడంతో సిరిసిల్ల ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, సాంప్రదాయ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు కమిషనరేట్‌కు చెందిన మహిళా సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. కమిషనరేట్‌కు చెందిన



మహిళా ఉద్యోగులు తమ తమ బతుకమ్మలను తీసుకువచ్చి, సాంప్రదాయ బతుకమ్మ పాటలతో, పూల అందాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అస్త్ర కన్వెన్షన్ హాలు బతుకమ్మలతో కళకళలాడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవం, సాంప్రదాయం, సమైక్యతకు ప్రతీక. మహిళలు ఉద్యోగాల్లోనూ, కుటుంబాల్లోనూ సమానంగా వెలుగొందుతున్నారు. ఇలాంటి పండుగలు మహిళా శక్తిని ప్రపంచానికి చాటుతాయి అని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "బతుకమ్మ లాంటి పండగలు, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి. సమాజానికి కూడా ఇవి ఒక స్ఫూర్తి" అని అన్నారు. ఉద్యోగులు కేవలం సేవలకే పరిమితం కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడుతూ పండుగను ఘనంగా జరపడం వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తుందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి కిరీటమణి అని, ఈ పండుగలో ఉద్యోగులు, మహిళలు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ కి చెందిన మహిళా పోలీసు సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
28 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## డిఎస్, కొండా లక్ష్మణ్ బాపూజీలకు నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం):** తెలంగాణ ప్రదేశ్ కమిటీ మాజీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ జయంతి సందర్భంగా నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అయన విగ్రహానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి శ్రీనివాస్ రాజ్యసభ సభ్యునిగా, మాజీ మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా ఎన్నో ఉన్నత పదవులు చేశారని, రెండు పర్యాయాలు పిసిసి అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత డి శ్రీనివాస్ దే అన్నారు. డి శ్రీనివాస్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రాన్ని నిజామాబాద్ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత డి శ్రీనివాస్ దేనని కొనియాడారు. అనంతరం వినాయక్ నగర్ లో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డీసీసీ జిల్లా అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ ముప్పా గంగాధర్, డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ యాదగిరి నాయక్, పద్మశాలి నగర అధ్యక్షులు పెంటూ దత్తద్రి, తదితరులు పాల్గొన్నారు.

### లలితా త్రిపుర సుందరిదేవి అలంకరణలో

## భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శనివారం ఆరువ రోజు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందగా ఎమ్మెల్యేకు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు, సంఘం నాయకులు పూర్ణ కుంభం, సన్నాయి మేళం తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆనంతరం ఎమ్మెల్యే ను, మాజీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ లను దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే అమ్మవారి ప్రసాదం స్వీకరించి, భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొండూర్ గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన వారసత్వానికి నూతన ఊపిరి..

### నేలకొండపల్లి బౌద్ధ క్షేత్ర అభివృద్ధి ప్రారంభం

### నెలరోజుల్లో పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ ఆదేశాలు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 27:(నినాదం):** జిల్లా చరిత్రలో విశిష్టమైన ప్రాధాన్యం కలిగిన నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వచ్చే నెలరోజుల్లోనే కార్యాచరణ మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. బౌద్ధ స్థూపాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్‌రావు, కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బౌద్ధ క్షేత్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను తుది రూపమివ్వాలని, పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 50 లక్షల రూపాయలను రాష్ట్ర పురావస్తు శాఖకు ఇప్పటికే విడుదల చేసినట్టు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రివర్యుల సూచనల మేరకు పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జున్‌రావు స్వయంగా బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి, సంరక్షణ పనుల ప్రగతిని సమీక్షించారు. 1970 నుంచి 1990 వరకు పలు దఫాలుగా జరిగిన త్రవ్వకాలలో మహాస్థూపాలు, విహారాలు, చైత్యాలు, శాతవాహన- ఇక్ష్వాకు కాలానికి చెందిన నాణేలు, బుద్ధ విగ్రహాలు, శిల్పాలు బయటపడ్డాయి. ఈ విలువైన అవశేషాలను సైట్ మ్యూజియంలో ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు పి. నాగరాజు, నర్సింగ్ సహాయసంచాలకులు బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పట్టణాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

### పట్టణాలను విస్మరించడం అంటే పేదలను పట్టించుకోకపోవడమే

### బిసిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



**ఖమ్మం, సెప్టెంబర్ 28(నినాదం):** ప్రస్తుత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలను నిర్మించడం వల్ల పేద ప్రజలకు ఏమి ఉపయోగమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఖమ్మం నగర పరిది లోని త్రీ టౌన్ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని,త్రీ టౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ (ఎం) ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బోస్ సెంటర్ నుండి కాల్వ ఒడ్డు సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్ర ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి అధ్యక్షతన జరిగిన సభలో పోతునేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ మేము తెలంగాణ రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తామని భారతదేశంలో ఉన్న రాష్ట్రాలతో మా పోటీ కాదు ప్రపంచంలో ఉన్న ముఖ్యమైన నగరాలతో మేము పోటీ పడతామని చెప్పి పాత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలు నిర్మిస్తామని ఎంతో గొప్పలు చెప్తున్నారని ఆరోపించారు. ఒకపక్క పాత నగరాలు ప్రజా సమస్యల నిలయంగా మారుతున్నాయని పాత నగరాలు పట్టించుకోకుండా ఫ్యూచర్ సిటీ నిర్మించడం వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ఈప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద ప్రజలు ఎక్కువగా నివసించేది పాత నగరాలలో నని ,పాత నగరాలను విస్మరించడం అంటే పేద ప్రజలను అభివృద్ధి నుంచి దూరం చేయడమేనని అన్నారు. వారి సమస్యలను గాలికి వదిలేయడమే అని ప్రభుత్వాన్ని విమర్శించారు .తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన జిల్లాల్లో ఖమ్మం జిల్లా ఒకటి అని,అలాంటి ఖమ్మం జిల్లా నడిబొట్టున ఉండి వ్యాపార,రాజకీయా ల నిర్వహణకి ముఖ్యమైన కేంద్రంగా ఉన్న త్రీ టౌన్ ప్రాంతం సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతుందని దుయ్యబ్టారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందటంఅంటే ఖమ్మం నగర కేంద్రం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ఎంతోమంది రాజకీయ నాయకులు ఖమ్మం నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రులైన ఖమ్మం త్రీ టౌన్ ని పూర్తి స్థాయిలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు. ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం అంటే పేద ప్రజలు నివసించే ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో పేదలు ఉంటారు కాబట్టి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని భ్రమల్లో నేటి పాలకులు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్రీ టౌన్ ప్రాంతం అభివృద్ధి కి నిధులు కేటాయించి నగర అభివృద్ధి కి పాటు పడాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ పార్టీ ఆద్వర్యంలో దశాల వారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం త్రీ టౌన్ లో ఇప్పటివరకు మినీ స్టేడియం, ప్రభుత్వ హాస్పిటల్ లేవని విమర్శించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో త్రీ టౌన్ ప్రాంతం ఉన్నదని ఇలాంటి త్రీ టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల పలు ప్రాంతాల్లో ని రోడ్లు కంకర తేలి భయంకరం గా తయారయ్యాయి అన్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ కంపు కొడుతోందని ఆరోపించారు. రోడ్లు , డ్రైన్లు అభివృద్ధి కావాలి అంటే త్రీ టౌన్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ నందిపాటి మనోహర్ ,మెరుగు సత్యనారాయణ, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు ,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, బండారు యకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, యర్రా రంజిత్ ఎస్కె ఇమామ్ ,శీలం వీరబాబు , ఎస్ కే సైదులు ,యర్రా మల్లికార్జున్, త్రీ టౌన్ కమిటీ సభ్యులు పోతురాజు జార్జి, ఎస్ కే బాబు గబ్బేటి పుల్లయ్య ,ఎర్ర నగేష్ సారంగి పాపారావు ,రంగు, హనుమంతచారి ,ఎస్కె.ఖాసీం, ఎస్కె .అమీనా, మీనాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు..

# అందించడమే లక్ష్యం

### • ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (నినాదం):** ఇది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్వి గార్డెన్లో మిర్యాలగూడ నియోజకవర్గ లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, CMRF చెక్కుల పంపిణీకార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ %ఖ్రా% రాజశేఖర్ రాజు కలిసి పంపిణీ చేశారు. మాట్లాడుతూ 400 మంది లబ్ధి దారులకు 4కోట్ల 64 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులు250 మంది లబ్దిదారులకు 90 లక్షల 50వేల రూపాయల విలువగల CMRF చెక్కులను పంపిణీ చేసారు. అనంతరం మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజి క్రింద 19 మహిళా సంఘాలకు 3 కోట్ల,64 లక్షల రూపాయలచెక్కు అందజేశారు. మా పెద్ద కుమారుడు బత్తుల సాయి ప్రసన్న, కోడలు వెన్నెల, నా సతీమణి బత్తుల మాధవి విన్నపం మేరకు నా కుమారుడి రిషప్షన్ వేడుకను రద్దు చేసుకొని ఆ డబ్బును 2 కోట్లురైతుల సంక్షేమం కోసం ఇవ్వడం జరిగింది.. అలాగే మా ఆడపడుచులకు అందరికీ సీమంతం చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు. నేను సామజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల నిర్ణయంతో రాజకీయాల్లోకి వచ్చిన వాడిని నాకు తెలిసిన రాజకీయం కేవలం పేదలకు, సహాయం చేయడం, సామాజిక న్యాయం చేయడం మాత్రమే అన్నారు.బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమం గత 3 నెలల కిందట మరల ప్రారంభించి ఇప్పటి వరకు 70 వేల మందికి ఈశ్వర బంధం ద్వారా భోజనాలు పంపిణీ చేసాము అని అన్నారు.. అలాగే మరో వినూత్న కార్యక్రమం శ్రీ శ్రీనివాస కల్యాణ శుభమస్తు పెళ్ళి కానుకను. విజయదశమి రోజు నుంచి పునరప్రారంభిస్తాము అని అన్నారు. నేను రాజకీయాలకు కొత్త కావడం మూలాన ఈ రెండు సంవత్సరాలలో 40 ఏళ్ల అనుభవం నేర్చుకున్నాను.. కచ్చితంగా నా పదివికాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడ నియోజకవర్గన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు. సామజిక న్యాయం కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటాము.. నాయకులు ప్రజలు అందరూ మార్పుకోసం సహకరించాలి అని అన్నారు.. నాకు టికెట్ ఇచ్చి గెలియించిన కాంగ్రెస్ పార్టీకి, మా నాయకులకు, నావెంట ఉన్న ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి పథకాల ద్వారా ప్రతీ పేదవాడికి సంక్షేమాలు అందడంతో పాటు, స్థానిక సంస్థల్లో బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ అందిస్తూ సామజిక న్యాయాన్ని పాటిస్తుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లు, ఎంపీడీవోలు, సీడీపీఓ లు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న మేనం శ్యామ్





### • తెలంగాణ నుండి మేనం శ్యామ్‌తో పాటు మరో ముగ్గురికి అవార్డులు

**మల్వార్ సెప్టెంబర్ 27 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో విజయవాడ/హైదరాబాద్/డాక్టర్ ధనాశి ఉషారాణి సంకల్పంతో తెలుగు భాష కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో విశేషమైన ఆయా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని డాక్టర్లు లాయర్లు సినీ ప్రముఖులకు, సీనియర్ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు అవార్డులు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో నలుగురు జర్నలిస్టులను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డులతో పాటు మెమొంటో కూడా అందజేశారు. ప్రజల కష్ట సుఖాలను దృష్టిలో ఉంచుకొని సమాజసేవపై ప్రేమ కురిపించే నలుగురు ఉత్తమ జర్నలిస్టులు ఎంపిక చేయడం జరిగింది అందులో ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి ఉత్తమ జర్నలిస్టు అవార్డుతోపాటు మెమొంటే కూడా ప్రధానం చేశారు. అదేవిధంగా జర్నలిజంలో ఒక లెజెండరీ అయినా ఆనం చిన్ని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల కృష్ణమోహన్ తో పాటు కరీంనగర్ కు చెందిన మరో జర్నలిస్టు కూడా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ ఒక జర్నలిస్ట్ కు కావాల్సింది గుర్తింపు అతి ముఖ్యమైనది ఇటువంటి ప్రోగ్రాం చేస్తూ జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్న డాక్టర్ ఉషారాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంపాదకీయులు ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిజం అనేది డబ్బులు సంపాదించుకోవడానికి చాలామంది వస్తుంటారు కానీ పేద ప్రజల వైపున ఎన్ని కేసులు అయినా కొట్లాడి ముందుకు వెళ్తున్నాము ఇంతకుముందు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అతిపెద్ద కార్యక్రమంలో కూడా నాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించడం ఇది రెండవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు మళ్లీ అందులో విజయవాడలోనే లభించడం ఆ కనకదుర్గమ్మ సాక్షిగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్లి పేద ప్రజల వైపునే మా జర్నలిజం ఉంటది ప్రజా వాయిస్ ఉంటది, ఇంత గొప్ప అవకాశం ఇస్తున్న నా తెలంగాణ ప్రజలతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా డాక్టర్ ఉషారాణి ఇంత పెద్ద ప్రోగ్రామ్స్ చేపట్టడం అందులో ఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ అయ్యుండి కూడా చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు జిల్లాలో పుట్టిన ఉషారాణి పంచలంచలుగా ఎదుగుకుంటూ అందరికీ ప్రోత్సాహం కల్పించుకుంటూ ఇంకా ముందు వరుసలోకి వెళ్లాలని మనస్ఫూర్తిగా ప్రజా వాయిస్ కోరుకుంటుంది అని తెలియజేశారు.

## పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, సెప్టెంబర్ 27( నినాదం) :** మండలంలోని మదనాపురం స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బంక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వినియోగదారులకు లనాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### యస్.బి.ఐ.టి. కళాశాలలో

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం, సెప్టెంబర్ 27(నినాదం):** తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రానికి ఉందని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించి సాంప్రదాయ రీతిలో నిమజ్జనం చేస్తారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులతో పాటు ఆయన సతీమణి బతుకమ్మ ఆడారు . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు డిడబ్ల్యూ దయానంద రాణి డి సి ఓ పద్మ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి ,మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పాదుకలు బహుకరణ



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 27( నినాదం):** 22వ వార్డు దుర్గ భవాని ఉత్సవ కమిటీ మహిళలు పట్టణంలోని కనకదుర్గ దేవాలయానికి 16 తులాల వెండి పాదుకలను బహుకరించారు. అనంతరం పాలాభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రులలో అమ్మవారికి పాదుకలను బహుకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో పేదింటి కళలు సాకారం

**కంటోన్మెంట్ లో డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే శ్రీగణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 27,(నినాదం):** కంటోన్మెంట్ నియోజక వర్గం నారాయణ జోపిడి, గాంధీనగర్, శ్రీరాం నగర్ డబుల్ బెడ్రూం ఇండ్లు పట్టాల పంపిణి కార్యక్రమమం జరిగింది. శనివారం జరిగిన కార్యక్రంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీ నియోజక వర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతో నిర్మాణం పూర్తి చేయించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, ఐపి ఆర్ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖామాత్యులు. పొన్నం ప్రభాకర్ , యంపీలు ఈటెల రాజేందర్ , అనీల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేసి వారి సొంతింటి కలను ప్రజాపాలన ప్రభుత్వంలో సాకారం చేసారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారులు ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలపడంతో మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను మీ సొంతింటి కలను నెరవేర్చడం బాధ్యతగా భావిస్తానని చెప్పారు. ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు అందుకుంటున్న లబ్ధిదారులకు దసరా పండుగ శుభాకాంక్షలు ఇండ్ల నిర్మాణానికి పూర్తిగా వెన్నుదన్నుగా నిలిచి, అధికారులతో నిరంతరం మాట్లాడి నిధులు మంజూరు చేపించి నేడు ఇళ్ల పట్టాలు అందించడానికి వచ్చిన గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా ఉండి , కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో నా వెన్నంటి నిలిచి, ఈ ఇండ్ల నిర్మాణానికి అన్ని విధాల కృషిచేసి నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. జిల్లా కలెక్టర్ మొదలుకొని హౌసింగ్ ఎండి వరకు నిరంతరం సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేసి త్వరగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేపించినందుకు అధికార యంత్రాంగానికి కూడా నా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా తాను ప్రత్యేకంగా హామీ ఇచ్చి గెలిచిన వెంటనే ఈ ఇండ్ల నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేస్తానని హామీ ఇచ్చాను నా హామీ మేరకు మంత్రులు, అధికార యంత్రాంగం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసినందుకు నా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల తరపున అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి తమ స్థలాలను ప్రభుత్వానికి అప్పజెప్పి కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న లబ్ధిదారుల సొంతింటి కలను నేను నెరవేర్చడం నా పూర్వజన్మ సుకృతం లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే నా జన్మ ధన్యం అయినట్లు అనిపిస్తుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని స్థలాలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో మాకు ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంది. మంత్రులు, ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రక్షణ శాఖకు చెందిన స్థలాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పేలా కృషి చేసి కంటోన్మెంట్ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తే మేము ఎప్పటికీ ఋణపడి ఉంటాం.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశయమైన కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో మా కంటోన్మెంట్ మహిళా సోదరీమణులకు కూడా అవకాశాలు కల్పించి ముందుకు తీసుకువెళ్తాం.. నన్ను ఆశీర్వదించి గెలిపించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపి నా ఋణం తీర్చుకుంటాను అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దాసరి హరిచందన, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి,జి హెచ్ ఎం సి కమీషనర్ ఆర్ వి కర్ణన్,హౌసింగ్ యండీ గౌతమ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ చక్రవర్తి, సంబంధిత డిపార్ట్మెంట్స్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు.. చదువే ఆధారం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం**



**చేవెళ్ల సెప్టెంబర్ 27 (నినాదం):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువే ముఖ్యమని అందుకు విద్యార్థులు చక్కకగా చదువుకోవాలని కాంగ్రె స్పార్టీ రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ పారామెడికల్ ఇంటర్ కళాశాల ఫ్రెషర్స్ డేను కేజీ ఆ గార్డెన్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సున్నపు వసంతం హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం వస్తుందన్నారు. ప్రణాళికా బద్ధంగా చదువుకుంటేనే విద్యార్థులు జీవితంలో గొప్ప స్థాయిలో ఉంటారని పేర్కొన్నారు. నేటి యువత ఫోన్లకు బానిసలై చెడు వ్యసనాలకు లోనై విలువైన జీవితాన్ని బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చెడు దారుల వైపు విద్యార్థులు వెళ్ళకూడదని సూచించారు. చదువుతో పాటు సమాజం కూడా తెలుసుకోవాలని చెప్పారు. గొప్ప గొప్ప స్థాయిలో ఉన్న వారంతా శ్రద్ధగా గొప్ప లక్ష్యంతో చదువుకున్న వారేనని తెలిపారు. అలాంటి వారి మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను మరెందరో మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడిచే ప్రయత్నం చేయాలని వివరించారు. ఆ మహనీయుల త్యాగ ఫలితం మరువలేనిదని కొనియాడారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో కలలు కంటారు వారి కలల నిజం. చేసే విధంగా గొప్ప గొప్ప చదువులు చదవాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఏ రంగాన్ని ఎంచుకున్నా కూడా సేవా భావం కలిగి ఉండాలని మిగతా వారికి ఆదర్శంగా తయ్యారవ్వాలని తెలియజేశారు. అనంతరం కళాశాలలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కలశాల యాజమాన్యం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కలశాల ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు, సీనియర్ జర్నలిస్టు కడమంచి ఆనంద్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ నేత



**వికారాబాద్, సెప్టెంబర్ 27(నినాదం) :** స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరు ఆయన ను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు )సుదీర్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీ లాల్ గార్ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటం లోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు తన యొక్క ఆస్తులు మొత్తం కూడా దానం చేసిన త్యాగశీలి, ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఆశించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో బి సి సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ ఉమేష్ కుమార్ , డి పి ఆర్ ఓ చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు కల్లెక్టెట్ సిబంది , తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

**రిజర్వేషన్‌లపై న్యాయపోరాటం చేస్తాం**

**శంకర్ పల్లి మండల బీసీ సేన అధ్యక్షులు కావలి రవీందర్ యాదవ్**



**చేవెళ్ళ సెప్టెంబర్ 27(నినాదం):** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు సరైన న్యాయం జరగలేదని,దామాషా పద్ధతిన ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీలకు తక్కువ సంఖ్యలో రిజర్వేషన్ లు కల్పించడం ముమ్మాటికీ బీసీలకు అన్యాయమే జరిగుతుందని శంకర్పల్లి మండలం బీసీ సేన అధ్యక్షులు కావలి రవీందర్ మండిపడ్డారు. శనివారం నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామాల వారీగా జనాభా ని పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు ఖరారు చేస్తే అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒకసారి ఆలోచించి బీసీ జనాభాను బట్టి రిజర్వేషన్లు విడుదల చేయాలి లేకపోతే అన్ని బీసీ సంఘాలను కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## జిహెచ్ఎంసి కమిషనర్‌ను

# కలిసిన కార్పొరేటర్ మేకల సునీత



**అల్వాల్, సెప్టెంబర్ 27 (నినాదం) :** గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోనికాలలో మౌలిక వసతులు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్న విధులు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు ఉన్నారు

# లంగాణ ఉక్కు మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ

**నివాళులర్పించిన భీమ్ భరత్**

**చేవెళ్ళ సెప్టెంబర్ 27(నినాదం):** నగరం లో ఎల్ బి స్టేడియం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివ సేన రెడ్డి కార్యాలయంలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ గొప్ప నాయకుడు, త్యాగధనుడు, అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. తెలంగాణ ఉక్కు మనిషి మన బాపూజీ అని అన్నారు. కౌన్సిలర్ పోస్టు వస్తే అట్టిపెట్టుకునే ఈ రోజుల్లో తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేశారని కొనియాడారు. లక్ష్యమే ధ్యేయంగా ముందుకెళ్లిన ఆయన మనకు మార్గదర్శులు అన్నారు చాలా మంది త్యాగాలు చేసినా. బాపూజీ లాంటి త్యాగం చేసిన వారిని చూడలేదు అన్నారు.



## నాగారం మున్సిపాలిటీ పరిధిలో

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

**మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో వేడుకలు**



**కీసర సెప్టెంబర్ 27, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్, రోడ్ నెం. 5 వద్ద బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఘనంగా జరిపారు. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, పూలతో పేర్చిన బతుక మ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, ఎ. బాబు,వార్డు ఆఫీస ర్లు, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బం ది, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతు కమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో ఐక్యతను, సంతోషాన్ని పెం పొందిస్తా యని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాలనీ వాసులు, ముఖ్యంగా మహిళలు, ఈ సంబురాలను విజ యవంతం చేయడంలో చురుకుగా పాల్గొనడాన్ని ఆయన అభినందించారు.

# మండలంలో ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ





**దమ్మపేట, సెప్టెంబర్ 28(నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మండలంలో ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను దమ్మపేట, మొద్దులగూడెం, అంకంపాలెం, గండుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరుతుందని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని, అశ్వరావుపేట నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇండ్లు మంజూరు చేయించిన రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అని, నియోజకవర్గంలో పేద ప్రజల కోసం ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు యువతకు సముచిత స్థానం కల్పించాలి

**చొక్కంపేట ఆంజనేయులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 27 (నినాదం):** స్థానిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని కూడా యువతకు సముచిత స్థానం కల్పించాలని సామాజిక ఉద్యమ కారుడు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం కేటాయించే రిజర్వేషన్లు అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఉండాలని కోరుతున్నామన్నారు. పంచా యతీ రాజ్ చట్టాల సవరణల పేరుతో గత రిజర్వేషన్ ప్రామాణి కాన్ని పాటించకుండా చేయడంతో యువతకు అవకాశాలు రాకుం డా రాజకీయ దగకు గురవుతున్న గ్రామాలు ఎన్నో ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో యువతకు సముచిత అవకాశాలు ఇవ్వాలని అన్నారు. హక్కులే కాదు అధికారం కోసం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కూడ యువత ముందుకు రావాలని అంతే కాకుండా యువత రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

## నాచారం గ్రామంలో ఎస్టీ సబ్ ప్లాన్

# ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు పంపిణీ



**దమ్మపేట, సెప్టెంబర్ 28(నినాదం):** మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను సొసైటీ చైర్మన్ ఏలిన రాఘవరావు, సీనియర్ నాయకులు యర్రగొర్ల రాధాకృష్ణ (రాధయ్య) ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిస్వార్థపు ప్రభుత్వమని అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీలో

# తెలంగాణ ఉద్యమకారుల బైక్ ర్యాలీ




**కీసర, సెప్టెంబర్ 27, (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలోని 584 మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( టియుఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొనసాగుతున్నటువంటి పాదయాత్రలో భాగంగా ఈ ఆదివారం నాగారం మున్సిపాలిటీ లో తెలంగాణ ఉద్యమకారు ల బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క బైక్ ర్యాలీలో ప్రతి ఒక్క ఉద్యమ కారుడు హాజరు కావలసిందిగా కోరుకుంటున్నాము తెలియజేశారు. ప్రారంభ స్థలం ఈ సి ఎల్ అంబేద్కర్ విగ్రహం నుంచి కీసరగుట్ట దేవస్థానం వరకు ఉదయం 09:00 గంటల నుంచి కొనసాగుతుంది అని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో టియుఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, టియుఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్, టియుఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండరు లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చేమకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు అని తెలిపారు.

# జిల్లా పాలనాధికారికి దసలి పట్టుపురుగుల రైతుల మొర



**కొమురం భీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (నినాదం) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూరు మండలాల కొలవార్ సంఘస్తులు అడవిలో పట్టుపురుగుల పెంపకం కోసం జిల్లా పాలనాధికారికి శనివారం దరఖాస్తు చేసుకున్నారు. తాము గత కొన్ని ఏళ్లుగా పట్టుపురుగుల పెంపకం చేస్తున్నామని, వాటి పైన వచ్చిన ఆదాయంతో జీవనం గడుపుతున్నామన్నారు. గత ఏడాది నుంచి అటవీశాఖ అధికారులు అడవుల్లో దసలి పట్టుపురుగుల పెంపకాన్ని అడ్డుకుంటున్నారని వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూరు మండలాల్లోని వివిధ గ్రామాల గిరిజన తెగకు చెందిన దాదాపు 350 కుటుంబాలు పట్టుపురుగుల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్నామని వారు తెలిపారు. కర్జల్లి రేంజ్ పరిధిలోని కోర్సినీ గ్రామ సమీపంలోని 172, 173, 183,184, 185 కంపార్ట్మెంట్లలో మాత్రమే నల్లమద్ది చెట్లు ఉన్నాయని, వాటి పైన దసలి పట్టుపురుగులు పెంచుకొని, ఆదాయం గడించేందుకు అనుమతి ఇవ్వాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకుడు సుధాకర్, దశలి పట్టుపురుగుల రైతులు పాల్గొన్నారు.

చేవెళ్ల రచ్చబండ దుర్గామాత మండపం వద్ద సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో సంస్కృతి కార్యక్రమాలు.

(చేవెళ్ళ నినాదం ప్రతినిధి)

